మహబూబ్‌నగర్
వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం సరికాదు

## అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆగ్రహం



పోలీస్ స్టేషన్ ముందు కార్యకర్తలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

**అలంపూర్ జనవరి 20, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు అని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఇది ప్రజాపాలన కాదు, కాంగ్రెస్ దుర్మార్గమైన పాలన అని ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ఘాటుగా విమర్శించారు. ఆలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లు రవి , ఎమ్మెల్యే విజయుడు హాజరుకానుండగా, ముందస్తుగానే కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా ఉండేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా పోలీస్ స్టేషన్‌లకు తరలించారు అని అన్నారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే విజయుడు స్వయంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకొని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. మా బీఆర్ఎస్ కార్యకర్తలను ఇలా అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్‌పై ప్రేమ ఉంటే వారిని లక్ష్యంగా చేసుకోవచ్చుని, మా కార్యకర్తలు లేనిదే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే ప్రసక్తి లేదన్నారు. ఇప్పటికైనా పోలీసులు కాంగ్రెస్‌కు కాకుండా ప్రజలకు సానుకూలంగా ఉండాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

# గవర్నర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్రతో కలిసి చెంచు పెంటలలో అభివృద్ధి కోసం రాష్ట్ర గవర్నర్ విడుదల చేసిన నిధులతో ప్రారంభించిన పనులపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా – మిగతా2లో..



క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

# రాష్ట్రస్థాయి క్రీడలకు క్రీడకారుల ఎంపిక

వనపర్తి వేదికగా జోగులాంబ జోన్-7

పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ

ఐదు జిల్లాల పోలీసు క్రీడాకారులతో హోరాహోరీగా జోనల్ సెలక్షన్స్

31 రకాల క్రీడల్లో పోలీసుల ఉత్సాహభరిత పోటీలు

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటేలా 90 మంది క్రీడాకారుల ఎంపిక

వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ

**వనపర్తి, జనవరి 20 ప్రభాతవార్త :** పోలీసు బలగాల శక్తి కేవలం ఆయుధాల్లోనే కాదు, క్రీడా మైదానాల్లోనూ ప్రతిఫలిస్తుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. తెలంగాణ పోలీసుశాఖ క్రీడా పరంపరకు ప్రతీక గా నిలిచే విధంగా జోగులాంబ జోన్-7 జోనల్ పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2026 టీం సెలక్షన్స్ క్రీడలను మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ క్రీడా మైదానంలో జిల్లా ఎస్పీ, నారాయణపేట జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ, రియాజ్ హుల్ హఖ్ తో కలిసి ప్రారంభించి. పోలీసు క్రీడాకారులకు ఉత్సాహాన్నిచ్చారు. ఈ జోనల్ సెలక్షన్స్‌కువనపర్తి, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల్, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా సిబ్బంది భారీ సంఖ్యలో – మిగతా2లో..

# తప్పు చేయకుంటే భయమెందుకు..?

అప్పుడే ఏమైంది.. ఇప్పుడే మొదలైంది

బిఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుంది

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి



టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి

**మహబూబ్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల అధికారం అనుభవించి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ళలో అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎన్నో తప్పుడు పనులు చేసిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు అవి ఎక్కడ బయట పడతాయోనని భయపడుతున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నాయకులకు సిట్ నోటీసులిస్తే తప్పుచేయని వాళ్ళయితే కామ్‌గా హాజ రు కావాలని, అలా కాకుండా రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేసి ప్రజ లకు ఇబ్బంది కలిగేలా హంగామా చేయడం ఎంతవరకు సమంజస మన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని అన్నారు. సిట్ అధికారులు నోటీసులు ఇచ్చిన సమయంలో మేం తప్పు చేయలేదు వెయ్యి సార్లయినా విచారణకు హాజరవుతామని చెప్పిన బిఆర్ఎస్ నా యకులు ఇప్పుడు ఎందుకు జంకుతున్నారన్నారు. పదేళ్ళ కాలంలో బిఆర్ఎస్ అవినీతి భాగోతం బయటపడుతుందని ఆ పార్టీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. సిట్ విచారణ ప్రారంభం అయిందే ఇప్పుడే కదా పూర్తి అయ్యే సరికి బిఆర్ఎస్ చీకటి ఒప్పందాలు, అవినీతి, అక్రమాలు ఒక్కొకటిగా అన్ని బయటపడతాయని కాస్త ఓపిగ్గా చూస్తూ ఉండాలని బిఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి అన్నారు.

# ఈ బ్రిడ్జి నిర్మాణంతో ప్రాంతాలు మరింత అభివృద్ధి

జూరాల ప్రాజెక్టు హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం

పనులను పరిశీలించిన

మంత్రి వాకిటి శ్రీహరి,

ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి...

బ్రిడ్జితో పాటు ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం



ప్రాజెక్ట్ పరిసరాల పనులను పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు, తదితరులు

**గద్వాల జనవరి 20, ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలో గద్వాల మండల పరిధిలోని కొత్తపల్లి నుండి ఆత్మకూరు వైపుగా వెళ్లే జూరాల ప్రాజెక్టు హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం పనులను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లు పరిశీలించారు. మంగళవారం గద్వాల మండలం కొత్తపల్లి గ్రామ సమీపంలో నిర్మాణం చేస్తున హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ త్వరగా పనులను పూర్తిచేసి ప్రజల్లోకి అందుబాటులో తీసుకురావాలనివారికి సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూరాల ప్రాజెక్టు సందర్శన పరిశీలనకు వచ్చిన సందర్భంలో ఈ ప్రాంతం ప్రజలు గద్వాలకు ఆత్మకూరు అనుసంధానంగా జూరాల హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందనీ, వెంటనే మంత్రి దీని ఆమోదం చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఇరు ప్రాంతాలకు మధ్య అనుసంధానం ఉండడంవల్ల ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే రవాణా వ్యవస్థ అవసరమని, దానివల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆర్థిక శాఖ మంత్రి 121 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందనీ, వెంటనే సీఎం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం చాలా సంతోషం అని హర్షం వ్యక్తం చేశారు. ఆత్మకూరు నుండి గద్వాలకు వెళ్లాలనుకుంటే పదినిమిషాల్లో గద్వాల్ లో చేరుకుంటారనీ ,అదేవిధంగా గద్వాల నుండి హైదరాబాదు వెళ్లే వారికి 35 కిలోమీటర్ వరకు రవాణా సౌకర్యం తగ్గుతుంది అని తెలిపారు. ఈ ఫోర్ లైన్ నిర్మాణం చేయడం వల్ల గద్వాల నుండి ఆత్మకూర్ మక్తల్ , మంత్రాలయం, బళ్లారి వరకు వెళ్లడానికి సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు లో నీళ్లు నిలువ ఉంచడానికి చెక్ డ్యాం లు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ , దీనికి నెమలి చెరువు నామకరణం చేయడం జరుగుతుందని తెలిపారు. జూరాల ప్రాజెక్టు హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రం కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందనీ, గద్వాల ఆత్మకూర్ ప్రాంతంలో సౌకర్యాలు పెరగడం వల్ల వ్యాపారాలు కూడా పెరుగుతాయనీ, రైతులు కూడా అభివృద్ధి చెందుతారనీ , అదేవిదంగా తెలంగాణ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ....గద్వాల ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే గద్వాల కు అనుసంధానంగా ఆత్మకూరు మక్తల్ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఈ రెండు ప్రాంతాలకు అనుసంధాలు ఉన్నప్పుడే మా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మా ప్రాంతం కృష్ణానది ఒడ్డున ఉండడం వల్ల ఆ ప్రాంతాలు



ప్రాజెక్ట్ పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి, ఎమ్మెల్యే

ఎలాంటి అభివృద్ధి చెందలేదనీ, ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి జూరాల ప్రాజెక్ట్ హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం చేయడం వల్ల ఈ రెండు ప్రాంతాలకు అనుసంధానం ఏర్పడుతుందన్నారు. దీనివల్ల హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు అనుసంధానం వుండడం వల్ల ఆయా ప్రాంతాలు భవిష్యత్తులో అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, సర్పంచ్ సుజాత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలి



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త:** మానవాళి యొక్క సుఖ శాంతి సౌభాగ్యము, ఆయురారోగ్య, ఐశ్వర్యములను కాంక్షించి లోకోద్ధరణత త్పరులగు మహనీయుల యజ్ఞయాగాది క్రతువులు, జప, తపములు, ప్రవచనములు, భజనల ద్వారా మనలో ఆధ్యాత్మికతను పెంపొందిం చుటకే స్వామి వారి కళ్యాణోత్సవాలను, యజ్ఞ హోమ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఊ ర్కొండ మండలం ఊర్కొండపేట శ్రీ అభయాంజనేయస్వామి బ్ర హ్మోత్సవాలు అంగరంగా వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున పెద్ద రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు పాల్గొని స్వామి వారిని దర్శించుకు న్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అధికా రులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంత రం ఆయన స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకా ల్లో పాల్గొన్నారు. వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందిం చి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కొంత సమయం దైవ చింతనకు కేటాయించాలని, దేవుని అనుగ్రహం ఆశీస్సులు లేని ది ఏది సాధ్యం కాదన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రి క జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని ఆయన పేర్కొన్నారు. సుఖమయ మైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, గోరటి శ్రీను, రమాకాంత్‌రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

సమన్వయంతో అధికారులు పని చేయాలి

ఫిబ్రవరి 1న రథోత్సవం

మహబూబ్ నగర్ కలెక్టర్ విజయేందిర బోయి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, దేవరకద్ర, జనవరి 20 ప్రభాతవార్త:** జనవరి 28 నుండి మార్చి 5 వరకు జరుగనున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి, మన్యం కొండ బ్రహ్మోత్సవాలను వివిధ శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి విజయవం తం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, మన్యం కొండ బ్రహ్మోత్సవాల ఏర్పా ట్లపై మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ సమీక్షి ంచారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల వారీగా చేయవలసిన పనుల ఏర్పాట్లు పై వివరించారు. బ్రహ్మోత్సవా లకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నం దున ముఖ్యంగా ఫిబ్రవరి 1 రథోత్సవం, శని, ఆదివారాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందు కు కనుగుణంగా అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు ఆర్అండ్‌బీ శాఖ అధికారులు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయా లని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కొండ పైన, దిగువన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు భక్తులకు 24 గంటల పాటు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల స్నానాల అవసరార్థం కోనేరులో నీటి నిల్వ ఉండే టట్టు చూడాలని అన్నారు. మత్స్య శాఖ అధికా రులు కోనేటి ప్రాంతంలో గజ ఈతగాళ్లను నియ మించాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు దేవాలయం పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం, తాటి కల్లు, మాంసం విక్రయాలపై కఠిన నిఘా పెట్టాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అధి కారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే స్పందించే విధంగా మొబైల్ టీం లతో పాటు రద్దీ రోజుల్లో అగ్నిమాపక వాహనం ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. బ్రహ్మోత్సవా లకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. కొండపైకి భక్తులను తీసుకు వెళ్లేందుకు మినీ బస్సులను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్.టి.సి., దేవాలయ అధికారులు సమన్వయంతో భక్తులను పైకి తీసుకు వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. బస్సుల పార్కింగ్ కు, ట్రాఫిక్ నియంత్రణకు ఆర్.టి.సి, పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాల ని అన్నారు విద్యుత్ శాఖ అధికారులు నిరంతరా యంగా విద్యుత్ సరఫరా ఉండేటట్టు చూడాలని అన్నారు. త్రాగునీరు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు మున్సిపాలిటీ, పంచాయ తీ శాఖా అధికారులు, శానిటేషన్, టాయిలెట్స్, శుభ్రతకు కావలసిన సిబ్బందిని నియమించాల ని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు, పంచాయతీ ఎం.పి.ఓ.లు, పంచాయతీ సిబ్బంది తో పాటు భూత్పూర్ మున్సిపాలిటీ –మిగతా2లో..

# దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదు

అండర్ పాస్ నిర్మించాల్సిన చోట... ఫ్లైఓవర్

నిర్మించి దేవరకద్రను రెండుగా చీల్చారు

దేవరకద్ర మున్సిపాలిటీ

కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

రూ.5 కోట్ల నిధులతో నూతన మున్సిపాలిటీ


ఆఫీస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, జనవరి 20 ప్రభాతవార్త:** గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర పట్టణ అభివృద్ధి కుంటుపడిందని, కమిషన్లు వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని, అండర్ పాస్ నిర్మించాల్సి న చోట ఫ్లైఓవర్ ని ర్మించి దేవరకద్రను రెండు చీల్చారని గత ప్రభు త్వ తీరుపై దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మండిపడ్డారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పం పిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లా డుతూ గత ప్రభుత్వం పదేళ్లుగా అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఒక్క డిగ్రీ కాలేజ్ తీసుకురాలేదని, హాస్పిటల్ నిర్మించ లేదని, కోర్టును ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, కాలేజ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే రూ. 6 కోట్ల నిధులు కేటాయించిందని, త్వరలో డిగ్రీ కాలేజ్ భవనాన్ని నిర్మించబోతున్నామన్నా రు. అదేవిధంగా ఇప్పటికే వంద పడకల హాస్పిట ల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని పనులు ప్రారంభమయ్యాయి అన్నారు. అదేవిధంగా తొందరలోనే కోర్టు కార్యకలాపాలు మొదలవు తున్నాయన్నారు. అనంతరం రూ. 5కోట్ల నిధుల తో నూతన మున్సిపల్ ఆఫీసుకు సంబంధించిన భవన నిర్మాణానికి భూమి పూజ చేశామని, దేవ రకద్ర మున్సిపాలిటీని అన్ని రంగా ల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని తెలియజేశారు. తదనంతరం –మిగతా2లో..



ఐదు కోట్ల నిధులతో మున్సిపాలిటీ భవన నిర్మాణాన్ని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

# పీయూను సందర్శించిన కలెక్టర్

**మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :** త్వరలో జరుగ నున్న మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ నిర్వ హ ణకు మంగళవారం పాలమూరు యూనివర్సిటీలో పలు భవనాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. యూనివర్శిటీ లో ఫార్మసీ కళాశాల భవనం, స్పోర్ట్స్ కాంప్లెక్స్, పిజికల్ ఎడ్యుకేషన్, గెస్ట్ హౌజ్ భవనాలను మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్‌కు కౌంటింగ్ హాల్ లు, స్ట్రాంగ్‌రూంల ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్, అండ్ రిసెప్షన్ సెంటర్‌ల ఏర్పాటుకు కలెక్టర్ ఈ భవనాలను పరిశీలించి అధికారులతో చర్చిం చారు. కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల ఉపకరణల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎస్. జరీనా బేగం

**మహబూబ్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధులు సంక్షేమ శాఖ, తెలం గాణా దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024, 25 ఆర్థిక సంవ త్సరానికి గాను శారీరక దివ్యాంగులకు, అంధులకు, మరియు బది రులకు, బ్యాటరీ వీల్ చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్ మెంట్, లాప్ టాప్స్, టాబ్స్ ఉచితంగా పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది. కావున మహబూబ్ నగర్ జిల్లాలోని దివ్యంగులు హెచ్‌టిటిపిఎస్://టిజిఓబిఎంఎంఎస్. ఇజిజి. జిఓవి. ఇన్ అను వెబ్ సైట్ నందు తేదీ 30.01.2026 లోపు అన్ని ధ్రువపత్రాలతో ఆన్ లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోగలరని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎస్. జరీనా బేగం కోరారు. దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి నియమ నిబంధనల మేరకు అర్హత గల దివ్యాంగులను ఎంపిక చేస్తారు. అర్హతలు, నిబంధనల కొరకు ఆన్‌లైన్ బెనిఫిషరీ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం (ఓబిఎంఎంఎస్) వెబ్‌సైట్‌ను సందర్శించగలరు.

# కెఎల్ఐ కాలువను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

**ఉప్పునుంతల, జనవరి 20 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామ శివారులో ఉన్న మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఉన్న కాలువను ఇరిగేషన్ అధికారులు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. కెఎల్ఐ కాల్వ కింద ఉన్న పొలాలు లీకేజీ ద్వారా నీటి దుర్వినియోగం కావడంతో గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి సూచనల మేరకు ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఈ కాల్వ ప్రాంతంలో నీరు విపరీతంగా పారడంతో రైతులకు ఎంతో ఇబ్బందిగా ఏర్పడడంతో సత్వరమే అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి కోరిక మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. పరిశీలించిన వారిలో ఇరిగేషన్ డి ఈ ఈ మాణిక్ ప్రభు, ఏఇ లు సందీప్ రెడ్డి, అలివేలమ్మ, రైతులు పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

## మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

**మక్తల్ టౌన్, జనవరి20 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో మంత్రి నివాసం క్యాంపు కార్యాలయంలో క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎన్నికల్లో పోటీ చేయ దలచుకున్న ఆశావాహులు తదితర నేతలు సమావేశానికి హాజరయ్యారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా తీసుకోవాల్సిన విధి విధానాలపై ఈ సమావేశంలో చర్చించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పక్కా ప్రణాళికతో ముందుకెళ్లి మన సత్తా చాటాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పట్టణంలోని వివిధ వార్డులలో ఉన్న సీనియర్ నాయకులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డైరీ ఆవిష్కరణ



టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డైరీ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగాఆరు దశాబ్దాలకు పైగా సేవలందిస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా శాఖ రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీని మంగళవారం కలెక్టర్ విజయేంద్ర బోయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరీని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలోనూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ మీడియా వారధిలా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా యూనియన్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు కాటం నాగరాజు గౌడ్, జిల్లా కార్యదర్శి నెలవెట్ల సతీష్ రెడ్డి, కోశాధికారి జిల్లెల రఘు, ఉపాధ్యక్షుడు మెహరాజ్, విద్యా సాగర్ రెడ్డి, సుదర్శన్, ఫోటోగ్రాఫర్ రఘు పాల్గొన్నారు.

## భూ బాధితులకు న్యాయం చేస్తాం



గ్రామసభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**దామరగిద్ద, జనవరి20 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలోని కానుకుర్తి రిజర్వాయర్ భూ బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంగళవారం కానుకుర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు భూ పరిహారంగా ఎకరాకు రూ. 20 లక్షలు అందజేస్తామన్నారు. ప్రొసీడింగ్ కాపీలో మార్పులు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్రనాయక్, ఎమ్మార్వో తిరుపతయ్య, కానుకుర్తి సర్పంచ్ నారనోళ్ల నారాయణ, ఇరిగేషన్ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్రలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర, జనవరి 20 ప్రభాతవార్త:** షాద్‌నగర్ నుంచి తిరుమల వరకు బండ్ల గణేష్ చేపట్టిన మహాపాదయాత్రలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా మంగళవారం బండ్ల గణేష్ చేపట్టిన మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపి, బండ్ల గణేష్‌ను శాలువతో ఘనంగా సన్మానించి, భూత్పూర్ దగ్గర పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మధు సూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో బ్యాగు ఫిల్లింగ్ కార్యక్రమం ప్రారంభం

**ఉప్పునుంతల, జనవరి20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్ట బోయే నర్సరీ పెంపకం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీని వాసులు ప్రారంభించారు. మంగళవారం స్థానిక ఎంపీ డీఓ వరుణ్ తేజ ఆదేశాల మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టబోయే హరితహారం కార్యక్రమంలోభాగంగా నర్సరీలో మొక్కలు పెంచడానికి బ్యాగ్‌ఫీలింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య,వార్డుసభ్యులు మల్లేష్, బాలగౌడు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

**ధన్వాడ,జనవరి 20 ప్రభాతవార్త :** నిజా మాబాద్ జిల్లాలో ఈ నెల 21, 22, 23 తేదీలలో జరగనున్న 69వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్17 సాఫ్ట్‌బాల్ పోటీలకు పీఎం కొండాపూర్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. 9వ తరగతి చదువుతున్న ఉదయ్ కుమార్, ఓంకార్, సైదులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజా రామ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సాంబియా నాయక్, కోచ్ డా.రామ్మోహన్‌గౌడ్, పీఈటీ ఆంజనేయులు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## గవర్నర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఆయా చెంచుపెంటల్లో ప్రారంభించిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేవలం 60 శాతం పని పూర్తి కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తి కాకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. చెంచు పెంటలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో పనుల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చెంచుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చెంచు పెంటలలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సౌకర్యం,కల్పించాలన్నారు. ఆయా చెంచుపెంటల్లో త్రాగునీటి వసతిని పూర్తిస్థాయిలో నిర్మూలించే విధంగా మంచినీటి బావులను వెంటనే ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చెంచులకు స్కిల్ డెవలప్మెంట్పై శిక్షణా తరగతులు నిర్వహించి వారికి వృత్తి నైపుణ్య అభివృద్ధి చిందేల ఆర్థికంగా బలపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు నిరక్ష్యం వహిస్తే చర్యలు చెప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, ఐటీడీఏ మేనేజర్ జాఫర్, మిషన్ భగీరథ ఈ ఈ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైసమ్మ జాతర ఉత్సవాలు

**దామరగిద్ద, జనవరి 20 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రం లోని స్థానిక వెంకటేశ్వర కాలనీలో మైసమ్మ జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మ వారికి జల్ది బిందె కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహిళలు బోనాలు తీసి నైవేద్యాలు సమర్పించారు. బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి గ్రామాన్ని చల్లంగా చూడాలని మొక్కులు మొక్కుకున్నారు. రెండవ రోజు పోలిచల్లే కార్యక్రమం, రెట్టపట్ల కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు బోకుల వెంకప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అద్దన్ కనికిరెడ్డి, వార్డు సభ్యులు,మాజీ ఎంపీపీ బక్క నరసప్ప, ఆశప్ప, గజలప్ప, ఆలయ పూజారి బర్ల ఆనంద్, మహాదేవ్, జోషి, హనుమంతు,బక్క మాణిక్యప్ప, జీకే వెంకటప్ప, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

# బాధ్యతాయుత డ్రైవింగ్ అవసరం

### మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం : ఎస్ఐ రామకృష్ణ

**అలంపూర్ జనవరి20, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం జోగులాంబ గద్వాల జిల్లాలో విస్తృతంగా కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్,ఆలోచనతో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్రముఖ్యమంత్రి ఏరేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమం, ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రజల మధ్యకు చేరింది అని అలంపూర్ ఎస్.ఐ. రామకృష్ణ అన్నారు. మంగళ వారం అలంపూర్ మండలం కాశీపూర్‌గ్రామంలో అరైవ్ అలైవ్ కార్యక్ర మంలో భాగంగా ఈ సందర్భంగా ఎస్. ఐ.మాట్లాడుతూ ప్రభుత్వ కార్యా లయాల దగ్గర రోడ్డు భద్రత, హెల్మెట్ ఆవశ్యకత, సీట్ బెల్టు ఆవశ్యకత, రాంగ్‌రోడ్ డ్రైవింగ్ వల్ల జరిగే నష్టాలు, రేష్ డ్రైవింగ్ వల్ల కుటుంబాలకు జరిగే నష్టాలు, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాల గురించి విస్తృతంగా అవగాహన కలిగి ఉండాలని ఎస్.ఐ.ప్రజలకు సూచించారు.నేటి ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యమే. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం, సీట్‌బెల్ట్‌ను పట్టించుకోకపోవడం, అధిక వేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ఇవన్నీ ప్రాణాలతో చెలగాటమే" అని స్పష్టం చేశారు. ప్రతి ప్రయాణం క్షేమంగా ముగియాలంటే బాధ్యతాయుత ప్రవర్తనే ముఖ్య మార్గమని తెలి పారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వాహన నియమాలు కేవలం నిబంధనలు కాదని, అవి ప్రాణ రక్షకాలు అని అన్నారు. మరి ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు.అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో వాహనాల పార్కింగ్ క్రమశిక్షణ గురించి వారికి తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించాలని నో హెల్మెట్ నో ఎంట్రీ అని నినాదాలు ఇచ్చారు.అదేవిధంగా నో హెల్మెట్‌నో ఎంట్రీని అమలు పరచాలని కోరారు.ట్రాఫిక్ నిబంధనల అమలు పోలీసులకే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను అరికట్టగలమని తెలిపారు.ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్‌యంత్రాంగం రానున్న రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టనుందని ఎస్.ఐ రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అలంపూర్ ఎస్సై రామకృష్ణ

# రాష్ట్రస్థాయి క్రీడలకు క్రీడకారుల ఎంపిక

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పాల్గొని క్రీడాప్రతిభను ప్రదర్శించారు.31రకాల క్రీడల్లో జోనల్ సెలక్షన్స్‌లో భాగంగా 100,200,400, 800, 1600 మీటర్ల పరుగులు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల పరుగులు కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్‌బాల్, కోకో,హైజంప్, లాంగ్ జంప్, షాట్‌పుట్, షటిల్ మొత్తం 31 రకాల క్రీడల్లో ఐదు జిల్లాలలో మొత్తం 370 మంది పోలీసు క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడ్డారు. ఈ జోనల్ సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులనుఫిబ్రవరి-2 నుంచి హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌కు 90 మంది పోలీసు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వృత్తిలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ అనేవి అత్యంత కీలకమని పేర్కొన్నారు.సమన్వయంతో కూడిన పనితీరును అలవర్చుతాయని తెలిపారు. జోగులాంబ జోన్-7 పరిధిలోని ఐదు జిల్లాల నుంచి వచ్చిన పోలీసు క్రీడాకారులు చూపిన ఉత్సాహం, పోటీ పటిమ ప్రశంసనీయమని పేర్కొంటూ ఈ జోనల్ సెలక్షన్స్ ద్వారా ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌లో జోగులాంబ జోన్-7 పేరు ప్రతిష్టలను మరింత పెంచేలా లక్ష్యసాధనతో, కఠిన సాధనతో పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. వనపర్తి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శాస్త్రీయంగా, నిస్పక్షపాతంగా సెలక్షన్స్ నిర్వహించామని పేర్కొంటూ, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి పోలీసు ఉద్యోగి తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలవడమే కాకుండా, యువతకు ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట్ జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీరియాజ్ హుల్ హఖ్, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర రావు, వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ, వనపర్తి సీఐ కృష్ణయ్య, వనపర్తి, మహబూబ్‌నగర్, గద్వాల్, నారాయణపేట్, నాగర్ కర్నూల్, జిల్లాల రిజర్వ్ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,అప్పలనాయుడు, వెంకటేష్, విజయ భాస్కర్,కృషయ్య, నరసింహ,రాఘవరావు, వనపర్తి ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు, ఐదు జిల్లాల ఎస్సైలు, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా తనిఖీ బృందం



పెనిమిళ్ళ ప్రాథమిక పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న తనిఖీ బృందం

**ఉప్పునుంతల, జనవరి 20 ప్రభాతవార్త :** మండలంలోని ప్రాథమిక పాఠశాల పెనిమిళ్ళ, లత్తిపూర్, అచ్చంపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల నడింపల్లి లను మంగళవారం జిల్లా తనిఖీ బృందం సందర్శించి రికార్డులు, రిజిస్టర్ లు, మౌలిక వసతులు, భోధన అభ్యసన ప్రక్రియలు, భోధనోపకరణాలు, పిల్లల అభ్యసన సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం, సహపాఠ్య కార్యక్రమాలు, ఎఫ్.ఎల్.ఎన్, ఎఫ్.ఎల్.ఎస్ కార్యక్రమాల అమలు మొదలగు అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి తగిన సూచనలు చేస్తూ విద్యార్థులు అందరూ తెలుగు, ఇంగ్లీష్ ధారాళంగా చదవడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేసే లాగ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అన్ని రికార్డులను సరిగ్గా నిర్వహించాలని జిల్లా తనిఖీ అధికారి కేతావత్ బిచ్య నాయక్, సభ్యులు గాజుల వెంకటేష్, నారుమొళ్ళ రవిందర్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సామ్య నాయక్, కేశవ రావు, సునిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తంగిడిగి సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ

### సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తా : సర్పంచ్ కంప్లి లింగప్ప

**కృష్ణ, జనవరి 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగిడి గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంప్లి లింగప్ప మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు పాలనలో కీలక పాత్ర పోషిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఆర్బిఐ విడ్స్ టీం గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వ పథకాలు గురించి సైబర్ క్రైమ్స్‌ను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు.స్త్రీ, శిశుసంక్షేమ శాఖ అనిత మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని చట్ట ప్రకారం స్త్రీ పురుషులు 18, 21 సంవత్సరాల తర్వాతనే పెళ్లి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ క్షీ ర లింగ, పంచాయతీ కార్యదర్శి వీరేష్, వార్డు సభ్యులు, ఆర్బిఐ విడ్స్‌కౌన్సిలర్లు వెంకటేష్‌గౌడ్, చాంద్ సుల్తానా, అనసూయ, లీగల్ అడ్వ కేట్ రమాదేవి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అనిత



గ్రామసభలో మాట్లాడుతున్న గ్రామసర్పంచ్ కంప్లి లింగప్ప

## సీఎం కప్ టోర్నమెంట్‌కు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోండి

**-మండల విద్యాధికారిణి ఉషారాణి**

**భూత్పూర్,జనవరి 20,ప్రభాతవార్త :** భూత్పూర్ మండల కేంద్రంలో ఈ నెలాఖరున జరిగే సీఎం కప్ మండల స్థాయి టోర్న మెంట్‌కు భూత్పూర్ మండలంలోని యువతీయువకులు,పాఠశాలల బాల బాలికలు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని మండల విద్యాధికారిణి ఉషారాణి,ఎంపీడీఓ ఉమాదేవిలు ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి గల్గిన యువతీ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు తమ పేర్లను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని,నమోదు చేసిన హార్డ్ కాపీని పోతులమడుగు జెడ్పీహెచ్ఎస్ లో పీఈఓగా పనిచేస్తున్న బి గజానందకుమార్‌కు ఈ నెల24లోపు సమర్పించాలని వారు కోరారు. వెబ్‌సైట్‌లో ఈ నెల 22లోపు నమోదు చేసుకోవాలని వారు కోరారు.నమోదు చేయాల్సిన వెబ్‌సైట్ https://stag.telan-gana.gov.in/cm cup/signup-SAT.G.Govt of Telan gana.ఈ సదవకాశాన్ని మండలంలోని యువతీయువకులు , విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్ విజయకృష్ణ

**లింగాల,జనవరి 20 ప్రభాతవార్త:** లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో (చెంచు) కుడికిళ్ళ నర్సింహా (69) మృతి చెందాడు. సర్పంచ్ విజయకృష్ణ మృతుని కుటుంబాని పరామర్శించి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ఎల్లవేళలా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుసనామాని వెంకటయ్య, కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి నిరంజన్, నాయకులు చందర్, చిరుత బాలరాజు, మార్కం పర్వతాలు,బెక్కం నరేష్, వార్డు సభ్యులు కె.రాజు లక్ష్మణ్, మహేష్, రవీంద్రచారి, రాము ఉస్సేన్, దేవేందర్, మల్లయ్య పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం



**వెల్దండ, జనవరి 20 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కర్నెకంటి వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెంకటయ్యను టిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారిలు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి,గణేష్, పుష్పలత,సురేషు, వెంకటయ్య, అరుణ్, మల్లయ్య తో పాటు తదితరులు ఉన్నారు.

## టెంకాయల సంచిని లాక్కోవడం సరైన పద్ధతి కాదు : ఎంపీ మల్లు రవి

**అలంపూర్ జనవరి 20, ప్రభాతవార్త:** శంకుస్థాపన సమయంలో టెంకాయలు కొట్టే సమయంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్పను అడ్డుకున్న ఎమ్మెల్యే విజయుడుకు తగదాని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి అన్నారు. మంగళవారం శంకుస్థాపన అనంతరం ఎంపీ మల్లు రవి ప్రెస్ మీట్‌లో ఈ సంఘటనపై ప్రస్తావిస్తు ప్రోటోకాల్ విషయంలో నేను వ్యతిరేకిని కాను ప్రోటోకాల్ నీకు నాకు ప్రోటోకాల్ ఇక్కడికి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ నాయకులకి కాంగ్రెస్ పార్టీ నాయకులు టెంకాయలు కొట్టడం సహజం ఎంపీగా ఫోటోకాల్ ఉన్న నాకే టెంకాయ ఇవ్వకుండా సంచి లాక్కోవడం ఏంటని ఎమ్మెల్యే విజయుడికి ఇది పద్ధతి కాదని చెప్పారు.అభివృద్ధి విషయంలో పార్టీలు చూడకూడదు అభివృద్ధికి నేను అన్ని పార్టీ నాయకులని కలుపుకుంటాను ఎమ్మెల్యే విజయుడు ప్రవర్తన బాధాకరం అని అన్నారు.శంకుస్థాపనకు ఎంపీ అయినా నాకే టెంకాయ ఇవ్వకుండా టెంకాయల సంచిని లాక్కోవడం ఏంటని నేను ఎంపీని కాదా అని అభివృద్ధి పనులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండొద్దు అన్నట్లు ప్రవర్తించడం ఏంటని ఎమ్మెల్యేను ప్రశ్నించాడు.నేను రియాక్ట్ అయ్యే పరిస్థితులుతీసుకురావద్దంటూ.. మీడియా సమావేశంలో హెచ్చరించారు.

## రైతులందరూ రైతు రిజిస్ట్రీను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

◆ మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్

**మద్దూర్, జనవరి 20 ప్రభాతవార్త:** మద్దూర్ మండలంలోని రైతులందరూ రైతు రిజిస్ట్రీను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్‌తో పాటు ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే రైతు రిజిస్ట్రీ అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు.రైతులు తమ గ్రామ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈఓలు) ఏఈఓలు ద్వారా లేదా సమీపంలోని మీసేవా కేంద్రాలను సంప్రదించి రైతు రిజిస్ట్రీ ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవచ్చని సూచించారు. రైతు రిజిస్ట్రీలో నమోదు చేయని రైతులకు భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందకుండా పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. రిజిస్ట్రీ నమోదు సమయంలో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, భూ వివరాలు,బ్యాంక్‌ఖాతా వివరాలు తప్పనిసరిగా తీసుకురావాలని.ఈ ప్రక్రియ పూర్తిగా రైతుల మేలుకో సమేనని, ఎలాంటి అపోహ లు అవసరం లేదని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. మద్దూర్ మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే రైతురిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**చిన్నంబావి, జనవరి20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదల పక్షాన సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని, అనారోగ్య బాధితులకు కార్పొరేట్ హాస్పిటల్లో మెరుగైన చికిత్స కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి లు విరివిగా అందజేస్తుందని కాంగ్రెస్ నాయకులు పానుగంటి నరసింహ, విభూషణ్ యాదవ్, పెరుమాళ్ళ శ్రీనివాస్ లు అన్నారు. మంగళవారం చిన్నంబావి మండల కేంద్రంలో రత్నగిరి కాలనీ కి చెందిన ఎల్ల పోగుల శివప్రసాద్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడంతో వారి తండ్రి ఈశ్వరయ్యకు మంత్రి జూపల్లి కృష్ణారావు మంజూరు చేయించిన రూ.37500ల సీఎంఆర్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అనారోగ్య బారిన పడిన నిరుపేదలకు నిత్యం అండగా నిలబడి సహాయ, సహకారాలు అందిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు విభూషణ్ యాదవ్, పానుగంటి నరసింహ, పానుగంటి బాల వెంకట్, కాకునూరు రామకృష్ణ అలియాస్ చిరంజీవి, పెరుమాళ్ళ శ్రీనివాస్, డి.చంద్రయ్య, పానుగంటి శ్రీనివాసులు, సుంకులు, మహేష్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి చేరికలు

**లింగాల, జనవరి20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శ్రీరంగపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ చెందిన నలుగురు వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాకం తిరుపతయ్య ఆధ్వర్యంలో శ్రీరంగపూర్ కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు వార్డుసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట ఇంచార్జీ మర్రి జనార్ధన్ రెడ్డి సమక్షంలో చేరారు. వారిని కండువా కప్పి సాదారణంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా నాగర్ కర్నూల్ మాజీఎమ్మెల్యే, అచ్చంపేట ఇంచార్జీ మర్రి జనార్ధన్ మాట్లాడుతూ పార్టీ చేరిన ప్రతి ఒక్కరికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వ మేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు పోల శ్రీనివాసులు, వార్డు సభ్యులు ప్రణయ్, సమీర్, వెంకటరమణ,కిట్టు పాల్గొన్నారు.

## మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ శానిటరీ సిబ్బందిని నియమించనున్నట్లు డి.పి.ఓ తెలిపారు.. దుకాణాల యజమానులు షాపు లు రోడ్డు పైకి రాకుండా ఏర్పాట్లు. చేయాలని,షాప్‌ల ముందు డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేసుకుంటేనే దుకాణాలకు అనుమతివ్వాలని,శుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని దేవాలయ అధికారులను ఆదేశించారు.ఫుడ్ ఇన్స్పెక్టర్ దుకాణాలను తనిఖీ చేసి ఆహార పదార్థాలన నాణ్యత ను పరిశీలించాలని ఆదేశించారు.కొండ పై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రో ల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులు తమ శాఖ తరపున సిబ్బందిని నియమించి విధులు నిర్వర్తించాలని సూచించారుఅదనపు ఎస్.పి. ఎన్.బి. రత్నం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున బ్రహ్మోత్స వాల సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు, దొంగత నాలు జరుగకుండా గట్టినిఘా ఉంచుతామని అన్నారు. ఈ జాతర సందర్భంగా 702 పోలీసు సిబ్బందిని 5సెక్టార్లలో, రెండు షిఫ్టులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భద్రతా ఏర్పాట్ల కొరకు 100 సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మన్యంకొండ ఆలయ ఈఓ శ్రీనివాస రాజు, ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహరెడ్డి,ఆర్‌డిఓనవీన్ అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారీ పెట్టి గౌరవించాలనే ఉద్దేశంతో,కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. స్వ యం సహాయక సంఘాల మహిళలకుతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో దేవరకద్ర మండలం అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరుణ్ కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, కురుమూర్తి చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, అంజన్ కుమార్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కొండ గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాంపండు, చంద్రమౌళి, ఉమ్మి గారి వెంకటేష్, బలుసుపల్లి శంకర్, మైనార్టీ అధ్యక్షులు జమీల్, ఇనాయాత్ అలీ,గౌని రాము, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ దీపికా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేష్ బాబు, బస్వాయి పల్లి సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ గోవర్ధన్, ఫక్రుద్దీన్, ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఇస్రంపల్లి సర్పంచ్ కృష్ణయ్య యాదవ్, పుట్టపల్లి సర్పంచ్ చెన్నకేశవులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

- దేశంలోనే ఎస్బిఐ నెంబర్‌వన్‌గా వెలుగుతుంది
- విద్య, వైద్య రంగాల అభివృద్ధికి నాలుగు కోట్లు వేచించడం సంతోషకరం
- నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి


మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి, జిల్లా కలెక్టర్ సంతోష్


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

**అలంపూర్ జనవరి 20, ప్రభాతవార్త :** గ్రామాలను దత్తత తీసుకొని ఎస్బిఐ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. మంగళవారం ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి స్వగ్రామం మానవపాడు మండలం పెద్దపోతులపాడు గ్రామంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమాల్లో భాగంగా ఎస్బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో చేపట్టిన గ్రామ సేవప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఎంపీ మల్లు రవితో పాటు, ఇతర అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి స్వగ్రామం పెద్దపోతులపాడుతో పాటు చుట్టుపక్కల మరోనాలుగు గ్రామా ల్లోనూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్బిఐ దేశంలో అన్ని బ్యాంకుల్లో కెల్లా నెంబర్‌వన్‌గా వెలుగు పొందుతోందని అలాంటి బ్యాంకుకు ఈ గ్రామవాసి చైర్మన్గా ఉండడం గర్వకారణం అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో ఎస్బిఐప్రజల ఆదరాభిమా నాలుపొందిందని పేర్కొన్నారు. తన స్వగ్రామంలోనూ ఎస్బిఐ ఫౌండేషన్ గ్రామ సేవ కార్యక్రమాలు ప్రారంభిం చాలని ఎంపీ ఈ సందర్భంగా కోరారు. ధరూర్, ఎర్రవల్లి చౌరస్తాలో కొత్తగా ఎస్బిఐ బ్రాంచ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వనపర్తి లో ఎస్బిఐ రీజనల్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు స్థలం కావాలని చైర్మన్ అడిగితే ప్రభు త్వానికి నివేదిక పంపామని, త్వరలోనే రూ.25 కోట్ల విలువైన స్థలాన్ని ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లా డుతూ పెద్దపోతులపాడు, చిన్న పోతులపాడు, చెన్నిపాడు, బొంకురూ, గోకులపాడు గ్రామాల్లో ఎస్బిఐ ఫౌండేషన్ రూ. 4 కోట్లు వెచ్చించి విద్య, వైద్య, ఇతర రంగాల అభివృద్ధికి కృషి చేయడం సంతో షంగా ఉందన్నారు. అక్షరాస్యతలో వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఎస్బిఐ చైర్మన్‌గా ఎదిగిన శ్రీనివాసులు శెట్టిని ఆదర్శంగా తీసుకొని ఇక్కడ యువత ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పెద్దపోతులపాడు గ్రామం లో పాఠశాల అభివృద్ధితో పాటు స్థానిక యువత ఆర్మీ, పోలీస్ ఉద్యో గాల్లో ప్రతిభచాటేందుకు శిక్షణకార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోఅంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించేందుకు రూ.12లక్షల నిధులు మంజూ రు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎస్బిఐ తెలంగాణ రాష్ట్ర సిజిఎం రాధాకృష్ణన్ మాట్లాడుతూ చైర్మన్ స్వగ్రామంలో చేపట్టిన సేవా కార్య క్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని ప్రాంతాల్లోఎస్బిఐ ఫౌండేషన్ తన సేవలను విస్తరిస్తుందని అన్నారు. గ్రామస్తులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామ సేవకార్య క్రమాల ను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం ఎస్బిఐ చైర్మన్ చెల్లా శ్రీనివా సులు శెట్టి సందేశాన్ని, పెద్ద పోతుల పాడు, చెన్నిపాడు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వీడియోలను ఎల్ఈడి తెరపై ప్రదర్శించారు. అంత కు ముందు పెద్ద పోతులపాడు ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అతిథులు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి కల్నల్ సంతోష్ బాబు యువ శిక్షణ కేంద్రంలో క్రీడలు, ఇతర అంశాలపై శిక్షణ తీసుకుంటున్న యువతతో అతిథులు మాట్లాడి గ్రూప్ ఫోటో దిగారు. మొబైల్ పశువైద్య ఆరోగ్య సేవలందించే శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని, వ్యర్థాల సేకరణకు వినియోగించే స్వచ్ఛత సాథీ వాహనాన్ని అతిథులు ప్రారంభించారు. అనంతరం చెన్నిపాడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లను అతిథులు ప్రారంభించారు. అక్కడి విద్యార్థులకు ఎస్బిఐ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. బహిరంగ సభలో పలువురు పేద విద్యార్థులకు ఎస్బిఐఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనా లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, భవిష్య భారత్ స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజింగ్ ట్రస్టీ హరిప్రసాద్, ఎస్బిఐ ఫౌండేషన్ సీఈవో స్వపన్ ధర్, ఫౌండేషన్ అధ్యక్షుడు జగన్నాథ్ సాహో, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సునీత తనం, భవిష్య భారత్ డైరెక్టర్ హేమంత్ కుమార్, గ్రామ సేవ కోఆర్డినేటర్ సిద్ధ లింగేష్, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదుకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించండి

**ఆత్మకూర్ జనవరి 20, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మ కూరు పట్టణం నుండి హైదరాబాద్ నగరానికి మదనాపురం వయా కొత్తకోట మీదుగా ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలంటూ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి మంగళవారం రోజు ఆత్మకూరుకు చెందిన పలువురు వినతిపత్రం అందజేశారు. ఆత్మకూరు నుండి కొత్తకోట మీదుగా హైదరాబాద్కు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతినిత్యం ఆత్మకూరు నుండి హైదరాబాద్ కు కొత్తకోట మీదుగా పోయే విధంగా తక్షణమే రవాణా అధికారులకు రాష్ట్ర మంత్రి ఆదేశాలు జారీ చేయాలని ఆత్మకూరుకు చెందిన సోమసాగర్ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రమంత్రి వాకిలి శ్రీహరికి వెండి పత్రం అందజేశారు.

## నేడు, రేపు సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**ఉప్పునుంతల, జనవరి20 ప్రభాతవార్త:** సీఎం కప్ క్రీడా పోటీలకు సంబంధించి ఇప్పటికే నమోదు చేసుకున్న క్రీడాకారుల ఎంపికలు మండలంలోని ఉప్పునుంతల పిఎం శ్రీ హైస్కూల్ ,వెల్టూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల నేడు, రేపు 21 ,22 తేదీలలో అభ్యర్థులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఉప్పునుంతల జోన్:ఉప్పునుంతల, ఐరట్వాన్‌పల్లి, మామిళ్లపల్లి,తాడూరు ప్రాంతాలకు చెందిన ఇప్ప టికే నమోదు చేసుకున్న క్రీడాకారులు జనవరి 21,22 న ఉదయం 9.00 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల లో పనిచేయుచున్నవ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ ను సంప్ర దించాలని కోరారు. వెల్టూర్ జోన్‌వెల్టూర్, జప్తి సడగోడు, మర్రి పల్లి, పెనిమిల్ల,కంసానిపల్లి ప్రాంతాలకు చెందిన ఇప్పటికే నమోదు చేసుకున్న క్రీడాకారులు నేడు జనవరి 21,22 న ఉదయం 9.00 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూర్ లోపనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ 995162 9694ను సంప్రదించాలని వారు కోరారు. ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులు తమ నమోదు ధృవీకరణ పత్రాలు, గుర్తింపు కార్డులు వెంట తెచ్చు కోవాలని నిర్వాహకులు సూచించారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**ఉప్పునుంతల, జనవరి20 ప్రభాతవార్త:** ఉప్పునుంతల మండలం లోని కాంసానిపల్లి గ్రామంలో నిరుపేద వృద్ధులకు మంగళవారం అచ్చంపేట వనవాసికల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపి ణీ చేశారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది వృద్ధు లకు దుప్పట్లు, ఉన్ని దుస్తులు పంపిణీ చేస్తున్నామని వన వాసి కల్యాణ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు అశోక్ రెడ్డి తెలి పారు. వృద్ధుల కోసం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ముందుకు వచ్చి దుప్పట్లు అందజేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థి లోకేష్ మృతి చెందడం బాధకరం

- కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి


మృతి చెందిన విద్యార్థి లోకేష్


మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20 ప్రభాతవార్త:** తాడూర్ మండలంలోని ఇంద్రకల్ గ్రామా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ కుమారుడు లోకేష్ (14) విద్యుదాఘాతానికి గురై మృతి చెందడం బాధకరమని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం చదువు నిమిత్తం ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన విద్యార్థి లోకేష్ పాఠశాల ఆవరణంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ విద్యుత్ స్తంభం దగ్గరవైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. లోకేష్ మృతద హన్ని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించడంతో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి లోకేష్ మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శోక సంద్రంలో మునిగిపోయిన బాలుడి కుటుంబాన్ని ఓదార్చి చిన్న వయస్సులో కుమారుడు అకాల మరణం సంభవించడం చాలాబాధాకరమన్నారు. అభగవంతుడు అకుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. వారి వెంటే పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు

**ఉప్పునుంతల, జనవరి20 ప్రభాతవార్త:** గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతను పరిశుభ్రత చేయడమే తన లక్ష్యంగా భావించి గ్రామంలో గత కొన్ని ఏళ్ల నుంచి పేరుకుపోయిన చెత్త చెదారని తొలగించేందుకు సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న నేనున్నాను అంటూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని, గ్రామంలో ఏ కార్యక్ర మంలోనైనా ముందుండి పనిచేస్తున్నని పేర్కొన్నారు. గ్రామాణాభివృద్ధే తమ లక్ష్యమని గ్రామ సర్పంచుగా ఎన్నుకున్న ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ప్రమాణం చేసిన దీక్షతో తాము గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతను తొలగించడమే తమ లక్ష్యమని పనిచేస్తు న్నానని సర్పంచ్ శ్రీనివాసులు అన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా తనకు సమాచారం అందిం చాలని, ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా తవ దృష్టికి తీసుకురావాలని,ప్రజల సమస్యల పట్ల అహర్నిశలు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎలుగొండ కృష్ణవేణి మృతి చెందారు. మృతి విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి భర్త ఆంజనేయులు గౌడ్ కు రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎముక రవి, వార్డు సభ్యులు తాడెం మోనిక మల్లయ్య, గుమ్మకొండ నాగమణి మహేంద్రం, దొక్కా చెన్నమ్మ జంగయ్య, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ కొ ఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాప మల్లయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య, నాయకులు ముక్తాల బాల్ జంగయ్య, పెరుమాళ్ళ శ్రీశైలం, దొక్కు రమేష్, దొక్కు బాలస్వామి, కుమ్మరి శ్రీరాములు, గుమ్మకొండ సాయన్న, మదన శ్రీను, పిప్పల్ల రామస్వామి, యార పర్శరాములు, మొక్తాల పవన్ కుమార్,గుమ్మకొండ అఖిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంధ విద్యార్థులను అభినందించిన మంత్రి

**ఆత్మకూర్ జనవరి 20 ప్రభాతవార్త:** బీహార్ రాజధాని పాట్నా నగరంలో ఇటీవల జరిగిన అందు ల గోల్బాల్ పోటీలలో ఆత్మకురుకు చెందిన అంద విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి మంగళవారం రోజు అంద విద్యార్థులను ఘనంగా సన్మానించారు. గోపాల్ పోటీల నిర్వహకుడు ప్రత్యేక శిక్షకుడు గాండ్ల శివ ఆధ్వర్యంలో మంగళవారం రోజు అంద క్రీడాకారులు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి తాము సాధించిన గోల్డ్ మెడలను మంత్రికి అందజేయడంతో మంత్రి వాకిడి శ్రీహరి కూర్చోతో పాటుగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. గోల్బాల్ పోటీలకు ముందుగా పాట్నా వెళ్లేందుకు ఆరు లక్షల రూపా యలు అవసరమైన నేపథ్యంలో రాష్ట్ర మంత్రి వాకిటి స్నేహం కలిసి విజ్ఞప్తి చేయడంతో తక్షణమే స్పందించి అంద విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు పొరపాటునందించిన మంత్రి వాకిటి శ్రీహరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


గోల్బాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన అంధ విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

## భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం


హోమ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం


పల్లకి సేవ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మాఘ శుద్ధ విదియను పురస్కరించుకొని మంగళవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువ జామున అభిషేకం అనంతరం కుంకుమార్చన నిర్వహించారు. భగవద్గీత, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిర్వ హించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించి అమ్మవారికి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు దంపతులు ఆలయ ఆవరణలో హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మహిళా భక్తులకు లక్కీ డీప్ నిర్వహించి 10 మంది మహిళ భక్తులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్ర మాలకు పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు పలు సూచనలు చేసి అన్న ప్రసాద పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్,వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ చిగుళ్లపల్లి శ్రీధర్,పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు,గుబ్బ ఈశ్వరయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందేరవి, అప్పాయిపల్లి శ్రీనివాస్, కల్మిచర్ల గోపాల్, కల్మిచర్ల రాఘవేందర్, శోభన్ బాబు, ఆంజనేయులు, దాచేపల్లి మనోహర్, గుగిల్ల శంకర్, వాసవి క్లబ్ అధ్యక్షులు బాదం హరీష్, బాదం సాయి లక్ష్మి, గోవిందు మోనిక, గోవిందు సంతోష్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చట్టం దృష్టిలో అందరూ సమానమే

- డిఎస్పి బుర్రి శ్రీనివాస్



మాట్లాడుతున్న డీఎస్పీ బుర్రి శ్రీనివాస్

**బిజినేపల్లి, జనవరి20 ప్రభాతవార్త:** చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, సమాజంలో శాంతిభద్రతలు ఫరిఢవిల్లాలంటే పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని నాగర్‌కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ సూచించారు. బిజినేపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం రాత్రి జరిగిన సంఘట నపై డిఎస్పి, సీఐ అశోక్‌రెడ్డితో పాటు విలేకరుల సమావేశం నిర్వహించారు. వెలుగొండ తాండ సమీపంలో నాగర్ కర్నూల్ వైపు వస్తున్న కారు టైరు పేలి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో భీముని తండాకు చెందిన కిషన్ నాయక్ గాయాల పాలు కాగా,కారు డ్రైవర్‌కు గాయా లైనట్లు తెలిపారు. కిషన్ నాయక్‌ను చికిత్స కోసం నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి,కారుతోపాటు పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చినట్లు వివరించారు. ప్రమాదం విషయం తెలుసుకున్న భీముని తండాకు చెందిన యువకుల ముందే డ్రైవర్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేయగా జీరో టాలరెన్స్ వచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదు చేయకుండానే కారు డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా తమకు అప్పగించాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగి సిబ్బందితో గొడవ పడిన వివరాలు స్టేషన్ సీసీ కెమెరాల్లో నమోదైనట్లు వివరించారు. మంత్రి రాజ నరసింహ పర్యటన బందోబస్తుకు వెళ్ళి వచ్చిన స్థానిక ఎస్సై శ్రీనివాస్ వసతి గృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా గొడవకు సంబంధిం చిన కేకలు విని నచ్చజెప్పే ప్రయత్నం చేసినట్లు వివరించారు. ఫిర్యాదు చేయకుండా గొడవకు దిగడం సరికాదని ఉదయం మాట్లాడదామని సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకుండా తమ సిబ్బందిపై తిరగబడినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను తప్పుతోవ పట్టిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. పౌరుల భద్రత, రక్షణే తమకు ప్రాధాన్యమని స్పష్టంచేశారు. ఇలాంటి ఘటనలు జరగడం సమా జానికి ఏమాత్రం మంచిది కాదన్నారు. చట్టానికి లోబడి పోలీసు శాఖ పని చేస్తుందని, తప్పు ఎవరు చేసినా కేసులు నమోదు చేస్తామని స్పష్టంచేశారు.

**తమకు న్యాయం చేయాలి :** రోడ్డు ప్రమాదానికి సంబంధించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అడగడానికి వెళితే పోలీస్ సిబ్బంది అకారణంగా తమపై చేయి చేసుకున్నారని వాపో యారు. సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని గిరిజన యువకులు కోరారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి 80 మంది చేరిక

- కొడంగల్ ఇంఛార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు


ఎనుముల తిరుపతిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

**మద్దూరు, జనవరి20 ప్రభాతవార్త:** ఉమ్మడి మద్దూరు మండలం కొత్తపల్లి మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ విధానాలపై విశ్వాసంతో అల్లిపూర్ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 80 మంది బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు హైదరాబాద్‌లోని కొడంగల్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి నివాసంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్య క్షులు శ్రీనివాస్‌ండ్డి, యాదయ్య, గడ్డం బాలరాజు (బీఎస్ఆర్ వార్డు నంబర్), జీ. కృష్ణయ్య, ఎస్టీ అధ్యక్షుడు చెందు నాయక్, బెల్లం రాము, హరిబాబు, వెంకట్రాములు, గొల్ల రాజు, తెలుగు రాజు,గొల్ల మల్లేష్, మాంగేష్‌నాయక్, ఆనంద్‌గౌడ్, శంకర్ నాయక్,బాలకృష్ణ, శ్రీను, బాబునాయక్, సాగర్ నాయక్, వెంక టయ్య, వడ్ల రాఘవేందర్, సురేష్ నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎనుముల తిరుపతి రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా చేరిన నాయకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు తిరుపతి రెడ్డి పాల్గొని పార్టీలో చేరిన వారిని అభినం దిస్తూ,వారికి పార్టీ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు


విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 20 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని కొట్ర ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించి విద్యా ర్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చెన్నకేశవులు మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాద నియమ నిబంధనలు పాటించాలని, అతివేగం ఎంతో ప్రమాదకరమని అన్నారు. విద్యార్థులు పాటలు, పద్యాలు, నాటకాల ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు తెలియజే యాలని విద్యార్థులకు సూచించారు. వ్యాసరచనలో ప్రథమ బహు మతిని బి.అవంతిక. ద్వితీయ బహుమతి గౌతమ్‌లు, ఉపన్యాస పోటీలలో ప్రథమ బహుమతి వర్షిత, ద్వితీయ బహుమతి త్రివేణిలకు పాఠశాలఇంచార్జ్ ఉపాధ్యాయులు సరిత అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభావతి, దార్య, జహంగీర్ తదితరులు ఉన్నారు.

## బ్లడ్ బ్యాంకును సందర్శించిన రెడ్ క్రాస్ చైర్మన్

**గద్వాల జనవరి 20, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లోని బ్లడ్ బ్యాంకును మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ సంగాల అయ్యప్ప ను సందర్శించారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంకులో రక్తం నిలువల గురించి అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంక్‌లోని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినిమ తేజశ్రీని కలిసి గవర్నమెంట్ హాస్పిటల్ లో బ్లడ్ బ్యాంకులో రక్తం నిలువలు తక్కువ ఉన్నందున త్వరలోనే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ క్యాంపును ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నా రు. డిసెంబర్ 18 రోజున గద్వాల పాత బస్టాండ్ రాజీవ్ చౌక్‌లో జరిగిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తం ఇచ్చిన వారికి బ్లడ్ బ్యాంక్ వారు బ్లడ్ కార్డ్స్, రిపోర్ట్స్ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. అదే విధంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి నెలలో ఒకసారి బ్లడ్ డొనేట్ కార్యక్రమాన్ని చేపడుతామని అయ్య పురెడ్డి తెలిపారు.

## పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలి

**ధన్వాడ, జనవరి 20 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల వాల్ పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ధన్వాడ మండల ప్రధాన కార్యదర్శి పరశురాం మాటా డుతూ జనవరి 23, 24, 25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర 23వ మహాసభలను విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1972లో ఉస్మానియా యూనివర్సిటీలోకామ్రేడ్ జార్జి రెడ్డి ప్రేరణతో ఆవిర్భ వించిన పిడిఎస్‌యు నేటివరకు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, విద్యార్థుల హక్కుల కోసం నిరంతర పోరాటాలు చేస్తోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించి,భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించుకునేందు కు ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## తుల్జాపూర్ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న సర్పంచ్

**కోయిలకొండ జనవరి 20, ప్రభాతవార్త:** నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కావాలని కోయిలకొండ మండలం ఉబ్బడి తాండ గ్రామ సర్పంచ్ హరి సింగ్ నాయక్ మంగళవారం మహారాష్ట్రలోని తుల్జా పూర్ అమ్మవారిని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకున్న అనంతరం సర్పంచ్ హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే నాయకుడు, కోయిలకొండ మండలానికి సాగు నీటిని తెచ్చి బీడు భూములన్ని పచ్చని పంట పొలాలుగా మార్చేందుకు నిత్యం కృషి చేస్తున్న కృషి వలుడు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి నీ చల్లంగా దీవించ మ్మ అంటూ తుల్జాపూర్ అమ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శంకర్ నాయక్, రవినాయక్, పాండునాయక్, దార్యనాయక్ పాల్గొన్నారు.

## పులులు, వన్యప్రాణుల గణన చేపట్టిన అటవీశాఖ అధికారులు

**లింగాల, జనవరి 20 ప్రభాతవార్త:** అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అచ్చంపేట డివిజన్, లింగాల రేంజ్ పరిధిలోని ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులులు, వన్యప్రాణుల గణన ప్రారంభించినట్లు అటవీ రేంజ్ అధికారి ఈశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా లింగాల రేంజ్ పరిధిలోని అప్పాయిపల్లి ఏరియాలో 2 కిలోమీటర్ల మేర కాలినడకనతో ఉదయం 6గంటల నుంచి వన్యప్రాణుల అడుగుజాడలను గుర్తిం చారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా చుక్కల దుప్పులు, మను బోతులు,కొండముచ్చులు,నీలి గాయాలు,అడవీ పందులు, కొండ గొర్రెలు, నెమళ్ళు,అడవికోళ్ళు తదితర వన్యప్రాణులు ఈ ప్రాంతం లో గమనించినట్లు తెలిపారు. అదే విధంగా పద్మనపల్లి, లింగాల, ధారారం బీట్ ఏరియాలో డిఆర్ఓ పర్యవేక్షణలో ఎఫ్బీఓల ఆధ్వ ర్యంలో ఉదయం సాయంత్రం శాఖాహార జంతువుల లెక్కింపు మొదటి రోజు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

